

తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

నల్లగొండ - సూర్యాపేట
యాదాద్రి భువనగిరి

NALGONDA-SURYAPET
YADADRI BHUVANAGIRI

బుధవారం, 16 అక్టోబర్ 2024


# తీరనున్న టీచర్ల కొరత

- కళకళలాడనున్న పాఠశాలలు
- నేడు విధుల్లో చేరనున్న 535 మంది కొత్త పంతులు
- అర్ధరాత్రి వరకు కొనసాగిన కౌన్సిలింగ్

ప్రజాజ్యోతి ప్రతినిధి /నల్లగొండ : డీఎస్సీ 2024 ఫలితాల్లో ఎంపికై న నూతన ఉపాధ్యాయులకు మంగళవారం జిల్లా కేంద్రంలోని డైట్ కళాశాలలో జిల్లా విద్యాధికారి బొల్లారం బిక్షపతి ఆధ్వర్యంలో 535 నూతన ఉపాధ్యాయులకు పోస్టింగ్ ఆర్డర్ అందజేశారు. గత రెండు మూడు రోజులుగా వారు జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో అపాయింట్ మెంట్ ఆర్డర్ కాపీ జిరాక్స్, జాయినింగ్ లెటర్ సమర్పించిన నూతన ఉపాధ్యాయులు మెరిట్ ర్యాం కుల ఆధారంగా ఖాళీల పోస్టులను ఎంపిక చేసుకు నేందుకు అవకాశం కలిపించి అనంతరం మాన్యు వల్ కౌన్సెలింగ్ నిర్వహించి ఎంపిక చేసుకున్న పాఠశాలకు పోస్టింగ్ అందజేశారు. జిల్లాలో 2024 డీఎస్సీ ద్వారా 605 మంది ఉపా ధ్యాయులు ఎంపికయ్యారు. కోర్టు కేసుల కారణం గా కొన్ని పోస్టులను తాత్కాలికంగా నిలిపివేసి 535 మందిజాబితా ప్రకటించారు. వీరికి కౌన్సెలింగ్ ప్రక్రియ మంగళవారం మిగతా 2లో..





# సామాన్య ప్రజలపై మోయలేని భారం

- నిత్యవసర వస్తువుల ధరల అమాంతం పెరుగుదల
- పన్నులు వేస్తూ పేద ప్రజలపై ఆర్థిక భారం మోపుతున్నారు
- ధరల పెరుగుదలకు నిరసిస్తూ 17 నుంచి సిపిఎం నిరసనలు

## మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి వెల్లడి

మిర్యాలగూడ, అక్టోబర్ 15,( ప్రజాజ్యోతి ): నిత్యవసర వస్తువుల ధరల పెరుగుదలకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 17 నుంచి సిపిఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో మిర్యాలగూడ నియోజకవర్గ స్థాయి ముఖ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి నిత్యవసర వస్తువుల ధరలను విపరీతంగా పెంచుతూ సామాన్య ప్రజలపై మోయలేని భారం మిగతా 2లో..

# సన్న రకం దాన్యంపై రూ.500 బోనస్



యాదాద్రి భువనగిరి అక్టోబర్ 15(ప్రజా జ్యోతి): జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ బెన్ షాలోమ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ హనుమంతు కె. జండగే వానాకాలం (ఖరీఫ్) - 2024-25 సీజన్ వరి ధాన్యం (సన్న రకం, దొడ్డు రకం) కొనుగోలుపై ఏఈఓలు, డీపీఎంలు, ఏపీఎంలుకొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, కమ్యూనిటీ కో-ఆర్డినేటర్ లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నాలుగు లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రానుందని అన్నారు. మిగతా 2లో..

- గ్రేడ్ ఏ ధాన్యానికి క్వింటాకు 2320 మద్దతు ధర
- సాధారణ రకానికి క్వింటాకు 2,300 రూపాయల ధర
- ధాన్యం కొన్న మూడు రోజుల్లోనే రైతులకు చెల్లింపులు
- నాలుగు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రానుంది
- 369 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు
- 322 దొడ్డు రకం 47 సన్న రకం వరి ధాన్యం సేకరణకు కొనుగోలు కేంద్రాలు
- వరి ధాన్యం కొనుగోళ్లను ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా సక్రమంగా నిర్వహించాలి
- జిల్లా కలెక్టర్ హనుమంతు కె జండగే

# రైతులు ప్రైవేట్ మిల్లులకు ధాన్యాన్ని అమ్మవద్దు

- జిల్లాలో తిప్పర్తి కొనుగోలు సెంటర్ కు ప్రత్యేక స్థానం ఉంది
- కేంద్రాలకు సన్న, దొడ్డు వడ్లను వేరువేరుగా తీసుకురావాలి
- సన్నవడ్లకు 500 రూపాయల బోనస్ ప్రభుత్వం కల్పిస్తుంది
- జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి



ప్రజాజ్యోతి ప్రతినిధి /నల్లగొండ : రైతులు తాము పండించిన పంటను ఎట్టి పరిస్థితుల్లో ప్రైవేటు మిల్లులకు తరలించవద్దని కలెక్టర్ నారాయణరెడ్డి చెప్పారు.

మంగళవారం ఆయన నల్గొండ జిల్లా, తిప్పర్తి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మిగతా 2లో..

# సన్న రకం ధాన్యంపై రూ.500 బోనస్



మొదటిపేజీ తరువాయి..

అలాగే జిల్లాలో, 369 కొనుగోలు సెంటర్ లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అందులో 322దొడ్డు రకం,47 సన్న రకం వరి ధాన్యం సేకరణకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం మొదటిసారిగా ప్రతిష్టాత్మకంగా సన్న రకం ధాన్యంపై రూ.



500 బోనస్ ఇవ్వనున్నట్లు తెలిపారు. గ్రేడ్.ఏ ధాన్యానికి క్వింటాకు 2320 మద్దతు ధర, సాధారణ రకానికి 2300 రూపాయలు గా ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించిందని అన్నారు.రైతులు శుభ్ర పరిచిన ధాన్యాన్ని సెంటర్లకు తీసుకొని రావాలని అన్నారు.ధాన్యం కొన్న మూడు రోజులోనే రైతులకు చెల్లింపు చేయడం జరుగుతుందని అన్నారు.ఈ నేపథ్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సన్న, దొడ్డు రకానికి వేర్వేరుగా రికార్డులను సరైన విధంగా నిర్వహించాలని, మూమెంట్ ప్లాన్ రిజిస్టర్ లను సన్న, దొడ్డు రకానికి వేరుగా నిర్వహించాలన్నారు.

ఈ రిజిస్టర్ లలో రైతు పేరు, ఫోన్ నంబర్, సమయం, స్థలం, రైతు సంతకం తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు.ఐకెపి సెంటర్లలో రైతులకు త్రాగునీరు, కూర్చోవడానికి వసతి సౌకర్యం కల్పించాలన్నారు. ఐకేపి సెంటర్లలో రైతులకు అనుగుణంగా ఏర్పాట్లు చేయాలన్నారు.ఐకేపి సెంటర్ లలో ధాన్యం తడవకుండా ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

ప్రతి ధాన్యం బస్తాలపై నెంబర్ ఉండాలని, దీనిని ప్రతి కొనుగోలు కేంద్ర నిర్వాహకులు కచ్చితంగా పాటించాలని, దొడ్డు రకాల,సన్న రకాల సెంటర్ లను ఏఈఓలు ప్రతి కొనుగోలు కేంద్రాలను సందర్శించాలన్నారు.

ఈ రెండు రకాల ధాన్యం తరలింపుకు వేరు వేరుగా రవాణా సౌకర్యం కల్పించాలని, ధాన్యం తేమ కొలిచే యంత్రాలను అందుబాటులో ఉంచాలన్నారు, వర్షాల పట్ల అప్రమత్తంగా ఉంటూ రైతులకు ముందస్తు అవగాహన కల్పించాలన్నారు.

సన్న బియ్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని,



ఓపీఎంఎస్ లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని, జిల్లాలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఈ వానాకాలం పంట కొనుగోళ్ల ప్రక్రియను విజయవంతం చేయాలని సూచించారు. ఈ కొనుగోళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఏ కేంద్రంలో అయినా ఈ సన్నాలకు రూ. 500 బోనస్ పట్ల అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.గన్నీ బ్యాగులు, టార్పాలిన్లు, డయల్ గ్రెయిన్ క్యాలిబర్ లు, చెక్ పోస్టులు, టోకెన్ ల జారీ, వేయింగ్ మెషీన్ లు, ప్యాడీ క్లీనర్ లు, తదితరాల ఏర్పాటుకు అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వానాకాలం ధాన్యం కొనుగోలు లో ఏవైనా సమస్యలు తలెత్తిన రైతులు లేదా ఇతరులు ఈ టోల్ ఫ్రీ నెంబర్ 7995120554 కు ఫోన్ చేసి తెలియజేయవచ్చని, సంబంధిత అధికారులు ఆ సమస్యను పరిష్కరించేందుకు వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

ఈ అవగాహన కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి ,రెవిన్యూ డివిజనల్ అధికారి అమరేందర్,డీసీఎస్ఓ వనజాత , డీఎం సివిల్ జగదీష్ కుమార్ ,డి పి మ్ సునీల్ రెడ్డి సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# టీచర్ల కొరత తీరనున్న

మొదటిపేజీ తరువాయి..

నిర్వహించాలని విద్యాశాఖ ప్రకటించి తిరిగి వెంటనే వాయిదా ప్రకటించింది. గంట ఎవదిలోనే కౌన్సెలింగ్ నిర్వహించాలని విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేయడంతో కౌన్సిలింగ్ ప్రక్రియ అర్ధరాత్రి వరకు కొనసాగింది.370 మంది ఎస్జీటీలు,159 మంది స్కూల్ అసిస్టెంట్లు,ఆరుగురు పీఈటీలు డివో చేతుల మీదుగా పోస్టింగ్ ఆర్డర్ కాపీ తీసుకున్నారు.ఉపాధ్యాయుల నియామకం పూర్తి కావడంతో నేటి నుండి ప్రభుత్వ పాఠశాలలు కళకళలాడ నున్నాయి.ఇప్పటికే అవసరమున్న చోట టీచర్లు లేక అవస్థలు పడుతున్న సంగతి తెలిసిందే.కొందరిని సర్దుబాటు చేయగా కొన్నిచోట్ల ఉన్న టీచర్లే ఇతర సబ్జెక్టులు బోధిస్తున్నారు.ఇటీవల కొందరు బదిలీలు కావడం వారిస్థానంలో కొత్తవారు రాకపోవడంతో కొందరిని రిలీవ్ చేయలేదు.ఇప్పుడు కొత్త ఉపాధ్యా యులు జాయిన్ అయితే నేడు వారు అంతా రిలీవ్ కానున్నారు. నూతన ఉపాధ్యాయులతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని విద్యార్థులు విద్యార్థి తల్లిదండ్రులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



రైతులు ప్రైవేట్ మిల్లులకు

## ధాన్యాన్ని అమ్మవద్దు

మొదటిపేజీ తరువాయి..

ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకువచ్చే రైతులు సన్న ఒడ్లను,దొడ్డు వడ్లను వేరువేరుగా తీసుకురావాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం జనవరి 1 నుండి చౌక ధరల దుకాణాల ద్వారా లబ్ధిదారులకు సన్నబియ్యాన్ని పంపిణీ చేయనున్నట్టు ఇది వరకే ప్రకటించిందని,అందువల్ల సన్న వడ్లను ప్రత్యేకంగా కొనుగోలు చేస్తే సన్న బియ్యం పంపిణీ చేసేందుకు అవకాశం ఉంటుందని,దీనివల్ల రైతులకు,కార్డుదారులకు మేలు జరుగుతుందని అన్నారు.ప్రత్యేకించి రైతులకు లాభం చేకూర్చేందుకు సన్నవడ్లకు రాష్ట్ర ప్రభుత్వం 500 రూపాయల బోనస్ ను సైతం ప్రకటించినట్లు కలెక్టర్ వెల్లడించారు. ఈ వానాకాలం పండించిన గ్రేడ్-ఏ ధాన్యానికి 2320/ రూపాయలు,సాధారణ రకానికి 2300/- రూపాయలు క్వింటాలుకు మద్దతు ధరను ప్రభుత్వం ఇస్తున్నదని, సనధాన్యానికి మరో 500 రూపాయల బోనస్ ను అదనంగా ఇస్తున్నదని తెలిపారు. అందువల్ల ఎట్టి పరిస్థితులలో దొడ్డు ధాన్యాన్ని సన్నధాన్యాన్ని మిక్స్ చేయవద్దని చెప్పారు .సనాధాన్యంలో సైతం వెరైటీ వారిగా రైస్ మిల్లులకు పంపించి సన్నబియ్యాన్ని పొందినట్లయితే సన్న బియ్యం తినే అందరికీ మేలు జరుగుతుందని అన్నారు.ఇంకా నెలరోజుల పాటు వర్షాలు వచ్చేందుకు అవకాశం ఉన్నందున కొనుగోలు కేంద్రాలలో వర్షానికి ధాన్యం తడవకుండా అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేయాలని, ముఖ్యంగా ఎప్పుడు కొన్న ధాన్యంను అప్పుడే మిల్లులకు పంపించే విధంగా లారీలు ,హమాలీలు, గన్ని బ్యాగులు, టార్పాలిన్లు, తూకం వేసే యంత్రాలు, తేమ కొలిచే యంత్రాలు అన్ని సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు.తేమ శాతం 17 కన్నాతక్కువ ఉన్న వాటిని అదే రోజు సాయంత్రంలోగా కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని ,కొనుగోలు చేసిన ధాన్యానికి తక్షణమే చెల్లింపులు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన చెప్పారు. జిల్లాలో తిప్పర్తి ధాన్యం కొనుగోలు సెంటర్ కు ప్రత్యేక స్థానం ఉందని, గతంలో సైతం పెద్ద ఎత్తున ఇక్కడి



నుండి ధాన్యం కొన్నట్టు తెలిపారు. ఈ సంవత్సరం జిల్లాలో 375 ధాన్యం కొనుగోలు కేంద్రాల ను ఏర్పాటు చేస్తున్నామని, గతం కంటే 100 కేంద్రాలు ఎక్కువగా ఏర్పాటు చేస్తున్నామని, రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రతి గ్రామం నుండి దాన్యం కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్ ,పి ఏ సి ఎస్ చైర్మన్ సంపత్ రెడ్డి ,మాజీ జెడ్పిటిసి రామి రెడ్డి, ఎన్ డీసీఎంఎస్ చైర్మన్ వెంకట్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, డిసిఒ , సీఈఓ పొలిశెట్టి బిక్షం, పిఎసిఎస్ డైరెక్టర్లు ఇతర అధికారులు ,ప్రజా ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

# సామాన్య ప్రజలపై మోయలేని భారం

మొదటిపేజీ తరువాయి..

మోపుతుందని ఆరోపించారు. ఒకపక్క నిత్యవసర వస్తువుల ధరల పెరుగుదల మరోపక్క ప్రజలపై పన్నులు వేస్తూ పేద ప్రజలపై మోయలేని ఆర్థిక భారం మోపుతున్నారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా, రైతు , కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని వాటిని నివసిస్తూ పట్టణ, మండల,జిల్లా కేంద్రాలలో నిరసనలు తెలపనున్నట్లు తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా జరిగే ఉద్యమాలకు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. ప్రజలకు విద్యా వైద్యం అందుబాటు లేకుండా పోయిందని, రోజు రోజుకు నిరుద్యోగం పెరుగుతుందని, అవినీతికి అంతం లేకుండా ఉందని ఆవేదన వ్యక్తంచేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలను గాలికి వదిలేసి కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే పాలన సాగిస్తున్నట్లు ఉందని ధ్వజమెత్తారు. ఒకరిపై మరొకరు ఆరోపణ చేసుకొని కాలయాపనచేసుకుంటున్నారని రాజకీయ విలువలు పూర్తిగా దిగజారిపోయాయని చెప్పారు. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తూ ప్రజలను పట్టించుకోవడంలేదన్నారు. ఈ వైఖరిపై నిరసిస్తూ ప్రజా ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. త్వరలో మిర్యాలగూడలో



జరగబోయే సిపిఎం పార్టీ జిల్లా మహాసభల సందర్భంగా ఈనెల 21న ఆహ్వాన సంఘం సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కమిటీ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు,నూకల జగదీష్ చంద్ర, రవి నాయక్, డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, భావండ్ల పాండు, వినోద్ నాయక్, శశిధర్ రెడ్డి, రాగిరెడ్డి మంగారెడ్డి, ఆయూబ్, రేమిడల పరుశురాములు, ఎండి అంజాద్, వరలక్ష్మి, తిరుపతి రామ్మూర్తి,పగిదోజు రామ్మూర్తి, పాపా నాయక్, దయానంద, కోటిరెడ్డి, దేశిరం నాయక్,రామారావు, నాగేశ్వర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ శాసనమండలి ఓటరు నమోదు ప్రక్రియ ప్రారంభం

మిర్యాలగూడ, అక్టోబర్ 15,( ప్రజాజ్యోతి ): మిర్యాలగూడ మండలం జప్తి వీరప్ప గూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మంగళవారం



ఉపాధ్యాయ శాసనమండలి ఓటరు నమోదు కార్యక్రమాన్ని పి ఆర్ టి యు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు యడవల్లి దామోదర్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికలలో ఉన్నత విద్యా సంస్థలలో పనిచేసే ఉపాధ్యాయులు అందరూ ఓటు నమోదు చేసుకోవాలని దీనికి 1 నవంబర్ 2018 నుంచి 30 అక్టోబర్ 2024 మధ్యకాలంలో ఉన్నత విద్యాసంస్థల్లో మూడు సంవత్సరాలు పని చేసినటువంటి వారు అర్హులని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటర్ గా నమోదు చేసుకోవాలని, గతంలో నమోదైనటువంటి ఓటర్లు కూడా ప్రస్తుతం నమోదు చేసుకోవాలని తెలిపారు.

ఓటర్ గా నమోదు చేసుకోవడానికి ఉపాధ్యాయుల యొక్క సర్వీస్ సర్టిఫికెట్, పాస్పోర్ట్ సైజ్ ఫోటో, ఓటరు గుర్తింపు కార్డు, చిరునామా తదితర వివరాలతో పి ఆర్ టి యు మిర్యాలగూడ మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు కందుల వెంకటరెడ్డి, గుర్రం రమేష్, జిల్లా బాధ్యులు గుడిపాటి కోటయ్య, అంబటి శ్రీను లను సంప్రదించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు పి. శిరీష ఉపాధ్యాయులు గుడిపాటి కోటయ్య ,పోరెడ్డి జగదీశ్వర్ రెడ్డి, వట్టె మాధవి, టి. శ్రీనివాస రెడ్డి, జలరాం, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ అంజిరెడ్డిని సన్మానించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు

ఆలేరు, అక్టోబర్ 15 (ప్రజాజ్యోతి): ఆలేరు మండల నూతన



తహసిల్దారుగా పదవీ బాధ్యతలు చేపట్టిన అంజిరెడ్డికి సాయి గూడెం బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం తాసిల్దార్ కార్యాలయంలో అంజిరెడ్డిని కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గంగాధరి సుధీర్ కుమార్, పట్టణ శాఖ ఉపాధ్యక్షుడు బీదని బాలరాజు, సీనియర్ నాయకులు పుట్ట పవన్, నగేష్, నరేందర్ తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబానికి బియ్యం అందజేత

ఆలేరు, అక్టోబర్ 15 (ప్రజాజ్యోతి): అనారోగ్యంతో ఆలేరు పట్టణం జంగాల కాలానికి చెందిన మోతే లింగయ్య మరణించగా విషయము తెలుసుకున్న పీఏసీఎస్ వైస్ చైర్మన్ చింతకింది చంద్రకళ,డాక్టర్ చింతకింది మురహరీ దంపతులు 50 కిలోల బియ్యం అందజేశారు. మంగళవారం మోతే లింగయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి సానుభూతి తెలియజేశారు.



# తప్పుడు సమాచారాన్ని ఎవరు నమ్మవద్దు

- లతీఫ్ షా ఉర్సు ఉత్సవాలు జరిపే హక్కు మాకే ఉంది
- 400 ల సంవత్సరాలుగా మా వంశస్థులు జరుపుతున్నారు
- గిట్టని వారు మాపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారు
- మతాలకు అతీతంగా జరిగే ఉత్సవాలు ఈనెల 17న ప్రారంభం
- విలేకరుల సమావేశంలో లతీఫ్ షా దర్గా ముతవల్లిలు

ప్రజా జోతి ప్రతినిధి /నలగొండ

నల్లగొండ పట్టణంలోని లతీఫ్ షా ఉర్సు ఉత్సవాలను జరిపే హక్కు వంశం ఆధ్వర్యంలో నిర్వహించే ఉరుసు ఉత్సవాలకు ఇతర రాష్ట్రాల నుండి కుల మతాలకు అతీతంగా పాల్గొంటున్నారని అన్నారు.తమను



తమకే ఉందని సయ్యద్ హజరత్ లతీపుల్లాషా దర్గా ముతవల్లిలు సల్మాన్ ఖాద్రి, సమీవుల్లా ఖాద్రి లు తెలిపారు.మంగళవారం వారు దర్గా ప్రాంతంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.ఈ సంవత్సరం ఉర్సు ఉత్సవాలను వకుబోర్డ్ ఆధ్వర్యంలో చేస్తామంటూ సోషల్ మీడియాలో వార్తలు చక్కెరలు కొడుతున్నాయని అన్నారు.బోర్డు ఇప్పటివరకు తమకు ఎలాంటి ప్రకటన పంపలేదని నోటీసులు కూడా జారీ చేయలేదని అన్నారు.గత 400 సంవత్సరాల నుండి తమ పూర్వికులు ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారని తెలిపారు.తమ భయపెట్టడానికి కొంతమంది కుట్రలు చేస్తున్నారని అన్నారు. ఈ నెల17 నుండి ఉత్సవాలు ప్రారంభం కానున్నాయని అన్నారు. స్థానిక మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి చేతులమీదుగా పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింద తెలిపారు.భక్తులంతా కూడా ముతవల్లిలా ఆధ్వర్యంలోనే ఉర్సు ఉత్సవాలు జరగాలని కోరుకుంటున్నారు.కానీ బోర్డు ఆధ్వర్యంలో ఉత్సవాలు జరగాలని కోరుకోవడం లేదని అన్నారు.ఈ విలేకరుల సమావేశంలో దర్గా మూత వల్లీలు రషీద్ సాబ్,ఒబేదుల్లా ఖాద్రి లు పాల్గొన్నారు.

# ఈనెల16 నుండి 19 వరకు ఉర్స్ ఉత్సవాలు

### ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలి

### జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి

ప్రజా జోతి ప్రతినిధి /నల్గొండ

ఈనెల 16 నుండి 19 వరకు నిర్వహించనున్న సయ్యద్ లతీప్ ఉల్లా షా ఖాద్రి ఉర్స్ ఉత్సవాలలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు.నల్గొండ పట్టణంలోని సయ్యద్ లతీఫ్ ఉల్లా షా ఖాద్రి ఉర్సు ఉత్సవాలపై మంగళవారం అయన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తో కలిసి జిల్లా అధికారులతో కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో సమీక్షించారు.ఉర్స్ ఉత్సవాలు గతంలో కంటే ఇంకా బాగా నిర్వహించేలా ప్రణాళికతో ముందుకెళ్లాలని జిల్లా కలెక్టర్ అన్నారు.ఉత్సవాల సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకూడదన్నారు. ఉత్సవాలకు వచ్చే ప్రజలకు అవసరమైన తాగునీరు,శానిటేషన్ వంటి అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు.16న ఉర్సు ఉత్సవాలు ప్రారంభమవుతాయని,17న గంధం ఊరేగింపు ఉంటుందని చెప్పారు.ఉత్సవాల సందర్భంగా ఎలాంటి సంఘటనలు జరగకుండా, శాంతియుతంగా ఉత్సవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులతో కోరారు.ఆర్డీవో డిఎస్పీ లు ఉత్సవాలను పర్యవేక్షించాలని చెప్పారు.ఉర్సు ఉత్సవాలు జరిగే చోట తాగునీరు,శానిటేషన్ ను నల్గొండ మున్సిపల్ కమిషనర్ , జిల్లా పంచాయతీ అధికారి మిషన్ భగీరథ ఎస్.ఈ లు ఏర్పాటు చేయాలని చెప్పారు.జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ సయ్యద్ లతీఫ్ ఉల్లా షా ఖాద్రి ఉర్సు ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఇందుకుగాను సంబంధిత అధికారులు అన్ని అంశాలపై సమగ్రంగా చర్చించి ఉత్సవాలను ప్రశాంతంగా, శాంతియుతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఉర్సు ఉత్సవాలు జరిగే చోట పార్కింగ్, క్యూ లైన్ల ఏర్పాటు, బ్యారికేడింగ్ వంటివి ఏర్పాటు చేయాలని అన్నారు. రాత్రి సమయంలో బందోబస్తుకు గార్డును ఏర్పాటు చేస్తామని, ట్రాఫిక్ ను నియంత్రించడం జరుగుతుందని, సీసీ కెమెరాలు సైతం ఏర్పాటు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణచంద్ర ,అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ ,ఇన్చార్జి ఆర్డిఓ శ్రీదేవి, పలువురు జిల్లా అధికారులు డిఎస్పి శివరామిరెడ్డి, నల్గొండ మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, పోలీస్, ఇతర అధికారులు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.



ప్రజాజ్యోతి
బుధవారం, 16 అక్టోబర్ 2024

## రెండో రోజుకు చేరిన ప్రైవేట్ డిగ్రీ కళాశాలల నిరవధిక బంద్

హుజూర్ నగర్, అక్టోబర్ 15 (ప్రజా జ్యోతి): గత మూడు సంవత్సరాలుగా ప్రైవేట్ డిగ్రీ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు ఫీజు రియంబర్స్ మెంట్ చెల్లించకపోవడంతో



రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలల బంద్ లో భాగంగా మంగళవారం సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ లో ప్రియదర్శిని కళాశాల రెండవ రోజు బంద్ పాటించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ పశ్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఇవ్వాల్సిన ఆర్టీఎఫ్ చెల్లించకపోవడంతో కళాశాల నిర్వహణ భారంగా మారిందన్నారు. ఈ బంద్ కు విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రియదర్శిని డిగ్రీ, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్స్ మట్టపల్లి రవీందర్, సిహెచ్ బాలు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## సీఎం కప్ క్రీడల ర్యాలీని విజయవంతం చేయాలి

ఈనెల 17న జిల్లా కేంద్రంలో క్రీడల ర్యాలీ..

సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్ 15, (ప్రజాజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే సీఎం కప్ క్రీడా పోటీల ర్యాలీ ఈనెల 17న యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రవేశిస్తుందని సంస్థాన్ నారాయణపురం స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు చెలివేరు సైదులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.



తెలంగాణలోని 33 జిల్లాలలో నిర్వహిస్తున్న క్రీడా టార్చ్ ర్యాలీ ఈనెల 17న జనగామ జిల్లా నుండి యాదాద్రి భువనగిరి జిల్లాలోకి ప్రవేశిస్తుందని తెలిపారు. గ్రామీణ క్రీడాకారులను తీర్చిదిద్దే ఉద్దేశంతో ప్రభుత్వం సీఎం కప్పు పోటీలను నిర్వహిస్తున్న అన్నారు. ఈ ర్యాలీలో గ్రామీణ క్రీడాకారులు, యువకులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి రావాలి

మాజీ జెడ్పీటిసి వీరమల్ల భానుమతి వెంకటేష్ గౌడ్

సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్ 15, (ప్రజాజ్యోతి) : మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి మంత్రి పదవి ఇవ్వాలని సంస్థాన్ నారాయణపురం మాజీ జడ్పీటిసి వేరే వాళ్ళ



భానుమతి వెంకటేశం గౌడ్ కాంగ్రెస్ అధిష్టానాన్ని కోరారు. మంగళవారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. మునుగోడు అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇస్తే ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని వీరమల్ల భానుమతి వెంకటేశం గౌడ్ కోరారు.

## అక్టోబర్ 17 నుండి 28 వరకు అధిక ధరలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా జరిగే ఆందోళనను జయప్రదం చేయండి.

సిపిఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి.

సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 15(ప్రజాజ్యోతి): దేశవ్యాప్తంగా రోజురోజుకు పెరుగుతున్న అధిక ధరలకు వ్యతిరేకంగా అక్టోబర్ 17 నుండి 28 వరకు జరిగే దేశవ్యాప్త ఆందోళన జయప్రదం చేయాలని సిపిఐ(ఎం ) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు,మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డిపిలుపునిచ్చారు.మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో జరిగిన సిపిఐ(ఎం ) సూర్యాపేట జిల్లా కార్యదర్శి వర్గం సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు దేశవ్యాప్తంగా అన్ని రకాల నిత్యవసర వస్తువుల ధరలు రోజురోజుకు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.పెరుగుతున్న ధరలను అరికట్టేందుకు చర్యలు చేపట్టడంలో కేంద్ర బిజెపి ప్రభుత్వం గోరంగా వైఫల్యం చెందిందని విమర్శించారు.పెరిగిన ధరలతోపేద,మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.ధరల భారం ప్రజలపై పడకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు.ప్రభుత్వ ఆహార సంస్థలో మొలుగుతున్న బియ్యం,గోధుమలు తదితర వస్తువులను పేదలకు ఉచితంగా పంపిణీ చేయాలన్నారు.బ్లాక్ మార్కెట్ లో నిలువ ఉంచిన నిత్యవసర వస్తువులను వెలికి తీసి పేదలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ వెంటనే అమలు చేయాలని కోరారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఐ(ఎం ) నిరంతరం కష్టజీవుల హక్కుల కోసం పోరాటాలు నిర్వహిస్తుందన్నారు.సిపిఐ (ఎం ) పార్టీ గ్రామస్థాయి నుండి,ఆల్ ఇండియా స్థాయి వరకు మహాసభలు నిర్వహిస్తున్నామని ఈ మహాసభల సందర్భంగా లోపాలను సవరించుకొని భవిష్యత్ కర్తవ్యాలను రూపొందించుకొని పార్టీ విస్తరణ పై



దృష్టిపెడుతున్నామన్నారు.
ఈ మహాసభల విజయవంతం కై ప్రజలందరూ సహాయ సహకారాలు అందించాలని కోరారు.సిపిఐ(ఎం ) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి,సి పి ఐ (ఎం ) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, మట్టిపల్లి సైదులు,మేదరమెట్ల వెంకటేశ్వరరావు,నగరపు పాండు,కోట గోపి,చెరుకు ఏకలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లాపురం గ్రామ శివారులో ప్రారంభమైన పైలట్ ప్రాజెక్టు

తిరుమలగిరి (సాగర్), అక్టోబర్ 15, (ప్రజాజ్యోతి): తిరుమలగిరి సాగర్ మండలంలోని ఎల్లాపురం గ్రామ శివారులో ఎల్లాపురం తండా, సుంకిశాల తండాలోని గిరిజన రైతులకు భూముల



సర్వే టీం లీడర్ నిడమనూర్ తాసిల్దార్ కృష్ణయ్య ఆధ్వర్యంలో మంగళవారం భూమి సర్వే ప్రారంభమైందని కాంగ్రెస్ పార్టీ నాయకులు, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు కుర్ర శంకర్ నాయక్, కేతవత్ రామకృష్ణ నాయక్ లు తెలిపారు. ఈ సందర్భంగా రెవిన్యూ అధికారులు, అటవీ అధికారులు తో సుంకిశాల తండా రిహాబిటేషన్ సర్వే నెంబర్లు 1నుంచి 57 మరియు సర్వే నెంబరు 255 సరిహద్దులకు గుర్తించడానికి పరిశీలించారు. ధరణి లో ఉన్న లోపాలను సరి చేయడానికి తిరుమలగిరి సాగర్ మండలాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయడానికి కృషిచేసిన గౌరవ ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డికి, మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి, నల్గొండ జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు లింగారెడ్డి కి గ్రామ రైతుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఎల్లాపురం



గ్రామ శివారులో రెవిన్యూ, ఫారెస్ట్ హద్దులు లేక అనేక సంవత్సరాల నుంచి ఫారెస్ట్ అధికారులకు గిరిజన రైతులకు మధ్య గొడవలు జరుగుతుందని ఈ పైలెట్ ప్రాజెక్టులో భాగంగా భూ సర్వే తో శాశ్వత పరిష్కారానికి నాంది పలుకుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్లు విజయ్, లక్ష్మణ్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ గిరి, ఉప సర్పంచ్ రవీందర్, గిరిజన సంఘం కార్మిక విభాగ జిల్లా అధ్యక్షులు కెలావత్ నాగేష్ నాయక్, మాజీ సర్పంచ్ లు బీమ్లా నాయక్, బిచ్చ నాయక్, ఎంపీటీసీ దేవు నాయక్, రమావత్ లాలూ నాయక్, హనుమంతు, హాథిరామ్ నాయక్, సోమ్లా నాయక్, దేవా, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రమాణ స్వీకారం చేయనున్న మార్కెట్ కమిటీ పాలకవర్గం

– నిడమనూరుకు రాష్ట్ర మంత్రులు,ఎంపి, ఎమ్మెల్యేల పర్యటన

–ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరుకానున్న పలువురు మంత్రులు,మాజీ సిఎల్పీ నేత,ఎంపీ,ఎమ్మెల్యే లు

నిడమనూరు,అక్టోబర్15(ప్రజాజ్యోతి): నిడమనూరు వ్యవసాయ మార్కెట్ నూతన కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, పాలకవర్గం సభ్యులు బుధవారం నిడమనూరు మండలకేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాల్ లో ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు నిడమనూరు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు యడవెల్లి రంగశాయిరెడ్డి పేర్కొన్నారు. ఈసందర్భంగా నిడమనూరు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు యడవెల్లి రంగశాయిరెడ్డి, నిడమనూరు నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి





సత్యనారాయణలు మాట్లాడుతూ నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్ పాలకవర్గం సభ్యులు బుధవారం ప్రమాణ స్వీకారానికి తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ,రాష్ట్ర రోడ్డు భవనాల శాఖా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి , మాజీ సిఎల్పీ నేత కుందూరు జానారెడ్డి ,నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి ,నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి లు హాజరుకానున్నట్లు తెలియజేశారు. అదేవిధంగా నిడమనూరు,త్రిపురారం మండలాల్లోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ శాఖ అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాలు, యూత్ కాంగ్రెస్ నాయకులు ,కార్యకర్తలు,కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కార్యకర్తలు, రైతులు హాజరై ప్రమాణస్వీకారం కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు.ఆయన వెంట నిడమనూరు వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ బుసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,పాలకవర్గం సభ్యులుగా మన్నెం శంకర్, పాల్వాయి చంద్రశేఖర్ రెడ్డి, మెండె వెంకటేశ్వర్లు, వంగాల అనిల్ కుమార్ రెడ్డి, సపావత్ శ్రీను,ఎండి యాకూబ్ అలీ, పొలగాని పరుశురాం,అనుముల మంజుల, కూరపాటి సైదులు,గంగుల గురువయ్య, రేపాల మధుసూదన్,బెలిదె అశోక్ లుతదితరులు,పాల్గొన్నారు.

## నేడు హాలియా మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారం

హాలియా,అక్టోబర్15(ప్రజా జ్యోతి) : హాలియా వ్యవసాయ మార్కెట్ కమిటీ కొత్త పాలకవర్గం నేడు ప్రమాణస్వీకారం చేయనున్నట్లు అధికారులు తెలిపారు.మండల కేంద్రంలోని లక్ష్మీ నరసింహ స్వామి ఫంక్షన్ హాల్ లో జరిగే కార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,రోడ్లు భవనాలు శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి,నల్లగొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి, నాగార్జునసాగర్



శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి హాజరు కానున్నారు.చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి,వైస్ చైర్మన్ కాలసాని చంద్రశేఖర్,డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నారు ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు తరలిరావాలని చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

## అభయాంజనేయ స్వామి దేవాలయంలో అన్నదానం

కోదాడ టౌన్ అక్టోబర్ 15 (ప్రజాజ్యోతి)
కోదాడ పట్టణంలోని వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో కొలువై



ఉన్న అభయాంజనేయ స్వామి ఆలయంలోహొమంగళవారం కావడంతోహొభక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో భక్తుల కొరకు అన్నదానంహొదాతలు శివకోటి సుభద్ర దేవి జ్ఞాపకార్థం శివకోటి వెంకటేశ్వరరావు,రాళ్ల బండి శంకరాచారి జ్ఞాపకార్థం రాళ్ల బండి వరలక్ష్మి, ప్రసన్నకుమార్,సుధా లతో పాటుహొ నెలవారి దాతల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదానాన్ని దాతలు, ఆలయ కమిటీ సభ్యులు కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు జూకురి అంజయ్య,ఆలయ సెక్రటరీ కోట. తిరుపతయ్య, అన్నదాన నిర్వాహకులు దేవరశెట్టి. హనుమంతరావుహొఆలయ కమిటీ సభ్యులు కృష్ణమూర్తి, సత్యం, బ్యాటరీ చారి, వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### తీన్మార్ మల్లన్న కలిసిన పంతం, జింకల

ఆలేరు, అక్టోబర్ 15 (ప్రజాజ్యోతి): ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మున్నూరు కాపు సంఘం రాష్ట్ర నాయకులు పలుగుల శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలుసుకుని దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం హైదరాబాదులోని తీన్మార్ మల్లన్న కార్యాలయంలో కలుసుకున్న శ్రీనివాస్ దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు మాజీ వార్డు సభ్యులు పంతం కృష్ణ, జింకల రామకృష్ణ యాదవ్ లు ఉన్నారు.



## మిర్యాలగూడ మున్సిపాలిటీలో ఇందిరమ్మ వార్డు కమిటీల ఏర్పాటు

ప్రతి వార్డు కమిటీలో ఏడుగురు సభ్యులు.. ఖరారు కానీ విధివిధానాలు

మిర్యాలగూడ, అక్టోబర్ 15, ( ప్రజా జ్యోతి ) :
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల అన్ని మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలలో ఇందిరమ్మ కమిటీలను ఈ నెల 15 వరకు ఏర్పాటు చేయాలని నిర్ణయించిన నేపథ్యంలో మంగళవారం తో ఇందిరమ్మ కమిటీల ఏర్పాటు గడువు ముగుస్తుండడంతో మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ అధ్యక్షతన స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ ఎం.డి యూసుఫ్ తో పాటు వార్డ్ కౌన్సిలర్లు, వార్డు ఆఫీసర్లతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఇందిరమ్మ వార్డు కమిటీలపై ప్రత్యేకంగా చర్చించి వార్డ్ ఆఫీసర్లకు, కౌన్సిలర్లకు ప్రత్యేక ఫారం అందజేశారు. ప్రతి కమిటీలో ఆయా వార్డు కౌన్సిలర్ చైర్మన్ గా , వార్డ్ ఆఫీసర్ కన్వీనర్ గా , సమ భావన సంఘ సభ్యులు ఇద్దరూ, ఎస్సీ, ఎస్ టి ల వర్గాల నుంచి ఒకరికి, వెనుకబడిన వర్గాల ( బీసీ) నుంచి ఒకరికి జనరల్ ( ఓసి) నుంచి ఒకరికి కమిటీలో సభ్యులుగా నియామకం చేయవలసి ఉండగా ప్రతి వార్డులో ఏడుగురు సభ్యులతో కమిటీలను నియమించారు. మిర్యాలగూడమున్సిపాలిటీలోని 48 వార్డులలో ఇందిరమ్మ కమిటీల ద్వారా 336 మంది సభ్యులతో మిర్యాలగూడ మున్సిపాలిటీ లో ఇందిరమ్మ కమిటీల ఏర్పాటు పూర్తియ్యింది . కమిటీ విధివిధానాలు ఖరారు కాకపోవడంతో




ఇందిరమ్మ కమిటీల పని విధానం, పాటించాల్సిన నిబంధనలు తెలియవలసి ఉంది. ఏది ఏమైనప్పటికీ ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా మిర్యాలగూడలో కమిటీల ఏర్పాటు ప్రక్రియను పూర్తి చేశారు.

## అర్హులైన పేదలకు నివేషన, సాగు భూములు అందజేయాలి

ఆలేరు, అక్టోబర్ 15(ప్రజాజ్యోతి):
అర్హులైన పేదలకు ఇంటి నివేషణ సాగు స్థలాలు అందజేయాలని సిపిఐ



జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆలేర్ పట్టణంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో చౌడబోయిన కనకయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అర్హులైన వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయాలని, నివేశన, సాగు భూములను అందజేయాలని గతంలో ఇచ్చిన భూములకు పట్టాలు ఇవ్వాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే హామీలను అమలు చేస్తామని 10 నెలలు గడుస్తున్న హామీల అమలులో విఫలం చెందారని అన్నారు. ఇందిరమ్మ ఇల్లు కట్టుకోవడానికి 5 లక్షల నుండి పది లక్షల రూపాయలు ఇవ్వాలని, గ్రామ కమిటీలలో ఇందిరమ్మ కమిటీల పేరు మీద అన్ని పార్టీలకు చెందిన అధ్యక్ష కార్యదర్శులకు స్థానం కల్పించాలని, అర్హులైన పేదల జాబితా తయారు చేసి వారికి ఇంటి స్థలాలు, రుణాలు చేయాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పొన్నబోయిన రవి, బొడ్డు ఆంజనేయులు, యాద పాక కిష్టయ్య, గుండె మల్లయ్య, టి ఆంజనేయులు, గీరబోయిన స్వామి, మాటూరి జానమ్మ, బిక్షపతి, పూలమ్మ, నాగమణి, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రమంతటా మద్యపానం నిషేధించండి...

-బీజేపి పూర్తి మద్దతిస్తుంది: బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏరెడ్ల శ్రీనివాస్ రెడ్డి
-అర్ధరాత్రి బెల్ట్ షాపులపై పోలీసుల దాడులను ఖండించిన బీజేపి
-పేదవాళ్లపై అక్రమ కేసులు బనాయించడం సరికాదు

నాంపల్లి,అక్టోబర్,15(ప్రజా జ్యోతి):
తెలంగాణ రాష్ట్రంలోని 119 నియోజకవర్గాలలో బెల్ట్ షాపులను బంద్ చేయండి. భారతీయ జనతా పార్టీ పూర్తి మద్దతిస్తుందని బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏరెడ్ల శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నాంపల్లి మండల కేంద్రంలో మీడియాతో మాట్లాడారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మద్యం నిషేధించినట్లుగా ప్రస్తుత తెలంగాణ రాష్ట్రంలో కూడా నిషేధించండి. రాష్ట్రంలోని 119 నియోజకవర్గాలలో ఒక్క మునుగోడు నియోజకవర్గం లోని నాంపల్లి మండలంలో బెల్ట్ షాపులపై పోలీసులు నిర్వహిస్తున్న దాడులను తీవ్రంగా ఖండించారు.పక్క మండలాలలో బెల్ట్ షాపులు విచ్చలవిడిగా నడుస్తున్నాయన్నారు. ముఖ్యంగా నాంపల్లి మండలంలో విచ్చలవిడిగా



నాటు సారా, గంజాయి దొరుకుతుందని, అది వదిలేసి ఒక ఇంట్లో నాలుగు మందు సీసాలు దొరికితే 40 సీసాలు అని చెప్పి బైండవర్ కేసులు నమోదు చేసి, వాళ్లపై అక్రమ కేసులు పెట్టి కోర్టుకు తరలిస్తున్నారని స్థానిక పోలీసులపై మండిపడ్డారు. మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, జిల్లా ఎస్పీ మునుగోడు నియోజకవర్గంలోని నాంపల్లి మండలంలో ఇండ్లలో పోలీసులు అర్ధరాత్రి దాడులు జరపమని పోలీసులకు చెప్పారని ప్రశ్నించారు. పోలీసులు జరిపే దాడులలో వికలాంగులు, వితంతువులు ఇళ్లలో దాడులు చేయడం ఇష్టం వచ్చిన రీతిలో దుర్భాషలాడడం తన్నడం ,కొట్టడం ఏమిటని పోలీసులను ప్రశ్నించారు. అదేవిధంగా బెల్ట్ షాపుల్లో పట్టుబడిన వ్యక్తుల దగ్గర సెల్ ఫోన్ లాక్కోవడం ఒక ఎస్సై కి అధికారం ఎవరిచ్చారని మండిపడ్డారు. బెదిరించడం, అసభ్యకరంగా మాట్లాడడం సమంజసం కాదన్నారు. భారతీయ జనతా పార్టీ మిత్రపక్షాలతో కలిసి పేదవాళ్లపై జరిగే అన్యాయాన్ని ఎదిరిస్తామన్నారు. మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి గౌరవం, నిమృతతో విన్నపం చేయునది.. పనికిరాని పంచాయతీ లకు వెళ్లి రాజగోపాల్ రెడ్డి ప్రతిష్టకు భంగం కలిగించుకోవద్దని, దయచేసి బెల్టు షాపులపై పునః ఆలోచించాలని, లేదంటే రాష్ట్రమంతటా బెల్ట్ షాపులు బంద్ చేయడానికి ఉద్యమించండి.. రాజగోపాల్ రెడ్డి నాయకత్వన భారతీయ జనతా పార్టీ కలిసి పని చేస్తామని అన్నారు. ఇప్పటికైనా అధికారులు తమ పద్ధతులు మార్చుకోవాలని, పేద ప్రజలను ఇబ్బందులకు గురి చేయొద్దని సూచించారు. నాంపల్లి ఎస్సైని వెంటనే సస్పెండ్ చేయాలని,లేదంటే నిరసన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. అవసరమైతే జిల్లా ఎస్పీ, రాష్ట్ర డిజిపి,మానవ హక్కుల కమిషన్ దగ్గర ఫిర్యాదు చేయాల్సి వస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపి మండల పార్టీ అధ్యక్షులు దాచేపల్లి నరసింహ, చిరుమామిళ్ళ గిరి బాబు, బీజేవైఎం మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్, హరి కుమార్, బొంత వెంకటయ్య, పంగ ఈశ్వర్, కామిశెట్టి శ్రీనివాస్,చందర్ నాయక్, నేతల్ల సత్యనారాయణ, నరహరి,శివ గౌడ్, నరేష్, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మైనార్టీ సెల్ ఆధ్వర్యంలో అబ్దుల్ కలాం జయంతి

కోదాడ టౌన్ అక్టోబర్ 15 (ప్రజాజ్యోతి)
భారతరత్న, మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ ఆధ్వర్యంలో మంగళవారం కోదాడ



పట్టణంలోని గాంధీ పార్క్ లో ఉన్నహోకలాం విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మైనార్టీ నాయకులు మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో జన్మించి తన మేధస్సుతో శాస్త్రవేత్తగా రాణించి భారతదేశాన్ని శాస్త్ర సాంకేతిక రంగాల్లో ముందించిన వ్యక్తి కలాం అని దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. నేటి యువత వారిని ఆదర్శంగా తీసుకొని వారి ఆశయాల సాధన కోసం కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ బాజన్, అలీ భాయ్, యస్ దాని, షాబుద్దీన్, ఖాజ మొయినుద్దీన్, ఎజాజ్, జహీర్,ఖాసీం, ముస్తఫా, మహిముద్,ఇమ్రాన్, ఖలీల్, అహ్మద్,రఫీ తదితరులు పాల్గొన్నారు.

## పాడి ఆవులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు ఇప్పించాలి

ఆలేరు, అక్టోబర్ 15 (ప్రజాజ్యోతి): పాడి రైతులు తమ ఆవులకు గేదెలకు గాలికుంటు వ్యాధి రాకుండా టీకాలు ఇప్పించాలని ఆలేరు మండల పశు



వైద్యాధికారిని డాక్టర్ చైతన్య అన్నారు. పాడి ఆవులకు, గేదెలకు గాలి కొంటూ వ్యాధి రాకుండా ప్రభుత్వం ఉచిత టీకాల కార్యక్రమంలో భాగంగా నీటి నుండి 14 నవంబర్ వరకు ఆలేరు మండలంలోని అన్ని గ్రామాలలో ప్రత్యేక శిబిరాల ద్వారా పాడియావులకు టీకాలు వేసే కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఆలేరు, శారాజిపేట, కొలనుపాక గ్రామాలలో 263 మంది పాడి రైతులకు చెందిన ఆవులకు, గేదెలకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చైతన్య, డాక్టర్ నవీన్ రెడ్డి, వి ఎల్ ఓ శ్రీనివాస్, సిబ్బంది రమ, వరలక్ష్మి, నరసింహ, స్వామి, శ్రావణ్, సుధాకర్, గోపి, పాడి రైతులు కరుణాకర్, ఆంజనేయులు, సిద్ధులు పాల్గొన్నారు.

# నాంపల్లి హైస్కూల్లో సీసీ కెమెరాల చోరీ

నాంపల్లి,అక్టోబర్,15(ప్రజా జ్యోతి): జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నాంపల్లిలో కొందరు గుర్తుతెలియని వ్యక్తులు సీసీ కెమెరాల చొరికి పాల్పడిన సంఘటన మంగళవారం వెలుగులోకి వచ్చింది. స్థానిక పోలీస్ స్టేషన్లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇచ్చిన ఫిర్యాదు వివరాల ప్రకారం నాంపల్లి మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు వేసవి సెలవుల్లో సీసీ కెమెరాలు గుర్తుతెలియని వ్యక్తులు చోరికి పాల్పడిన సీసీ కెమెరాలు చోరీ చేయడం మరో కెమెరాను ధ్వంసం చేయడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రధానోపాధ్యాయులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్సై మొగుళ్ళ శోభన్ బాబు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## పోచంపల్లిలో కాంగ్రెస్ నాయకుల రాజీనామాల పర్వం

భూదాన్ పోచంపల్లి,అక్టోబర్ 15 (ప్రజాజ్యోతి)
వలిగొండ, భూదాన్ పోచంపల్లి మండలాలకు చెందిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్ష పదవికి తడక వెంకటేశ్వర్లు సోమవారం రాజీనామా చేయడంతో పోచంపల్లి పట్టణంలో కాంగ్రెస్ నాయకుల రాజీనామాల పర్వం మొదలైంది. పలువురు పట్టణ అధ్యక్షుడు వార్డు అధ్యక్షులు యూత్ నాయకులు మహిళ నాయకులు పార్టీ పదవులకు రాజీనామాలు చేయడం జరుగుతుంది. ఈ సందర్భంగా పోచంపల్లి పట్టణంలో కాంగ్రెస్ పార్టీలో జరిగే రాజీనామాలపై ప్రజలు వివిధ పార్టీల నాయకులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు పార్టీకి అండగా తడక వెంకటేశ్వర్లు వెన్నుదన్నుగా ఉన్నాడని గత 30 సంవత్సరాలుగా భువనగిరి నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగర వేయకపోయినా పోచంపల్లి పట్టణంలో ప్రతి కార్యకర్తకు అండగా ఉంటూ పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండి పార్టీని ముందుండి నడిపి ఎమ్మెల్యే కుంభం గెలుపులో ప్రముఖ పాత్ర పోషించిన నేతగా మంచి పేరుంది. అలాంటి నాయకులు రాజీనామా చేయడంతో కాంగ్రెస్ పార్టీలో అంతర్గత విభేదాలు తలెత్తాయని అభిమానులు ఆందోళన వ్యక్తం చేస్తు తడకకు మద్దతుగా పార్టీ పదవులకు రాజీనామాలు చేస్తు పార్టీకి అండగా ఉంటామని తెలియజేస్తున్నారు.

## లక్కీడ్రా లో బంగారు ముక్కుపోగు దక్కించుకున్న శంకర్

నాంపల్లి,అక్టోబర్,15(ప్రజాజ్యోతి): మండలంలోని దేవత్ పల్లి గ్రామంలో కనకదుర్గమ్మ దేవి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. ఈ



సందర్భంగా చేపట్టిన రూ.1001/- తో మూడు తులాల దుర్గామాత ముక్కు పోగు లక్కీ డ్రా చేపట్టారు. మంగళవారం నిర్వహించిన లక్కీ డ్రా లో బండోని తండా గ్రామ నివాసి మునావత్ శంకర్ సొంతం చేసుకున్నారు.సుమారు మూడు తులాల బంగారు ముక్కుపోగు దక్కించుకున్నాడు.ఉత్సవ కమిటీ సభ్యులు ముక్కుపోగు అందజేసి పలువురు అభినందనలు తెలిపారు. ఎంతోమంది లక్కీ డ్రా లో పాల్గొనగా తనకు ముక్కు పోగు దక్కడం అదృష్టంగా భావించారు.

## నేడు సీసీఐ కేంద్రం ప్రారంభం

చింతపల్లి అక్టోబర్15(ప్రజాజ్యోతి) చింతపల్లి మండల వ్యవసాయ మార్కెట్ లో బుధవారం సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్, మార్కెట్ చైర్మన్ దొంతం సంజీవ్ రెడ్డి అలివేలు చేతులుమీదుగా ప్రారంభించానున్నట్లు మార్కెట్ కమిటీ స్పెషల్ గ్రేడ్ కార్యదర్శి ఎస్.వేణుకుమార్ తెలిపారు. మంగళవారం అయన విలేకరులతో మాట్లాడుతు పత్తి రైతులు ఆదుకునేందుకే సీసీఐ కేంద్రాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. చింతపల్లి మండల కేంద్రంలో ఉన్న శివసాయి కాటన్ జీన్నింగ్ మిల్లులో కొనుగోలు కేంద్రాన్ని ఉదయం 10 గంటలకు ప్రారంభించనున్నారు. ఈ పత్తి కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులు దళారుల చేతుల మోసపోకుండా సీసీఐ కేంద్రంలోని పత్తిని విక్రయించుకోవాలని సూచించారు. పత్తి మద్దతు ధర రూ.7521, మధ్యరకం పత్తి ధర రూ.7121ను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సీసీఐ కొనుగోలు కేంద్రంలో రైతులు ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించాలని కోరారు.

## అర్ధ శతాబ్ది ఉత్సవ సభ గోడప్రతుల ఆవిష్కరణ

భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 15 (ప్రజాజ్యోతి)
పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పీడీఎస్ యు – పీవైఎల్ ఆధ్వర్యంలో అర్ధ శతాబ్ది ఉత్సవ సభ గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పి.వై.ఎల్ పోచంపల్లి పట్టణ కార్యదర్శి పగడాల శివ మాట్లాడుతూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీ డీ ఎస్ యు) 50 ఏళ్లుగా విద్యార్థుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటాలు చేస్తూ, విద్యార్థి ఉద్యమంలో తన పాత్రను క్రియా శీలకంగా పోషిస్తుంది. జార్జిరెడ్డి స్థాపించిన పి.డి.ఎస్.యూ దేశ వ్యాప్తంగా విస్తరించి ఉద్యమాలను చేస్తుంది. ఉస్మానియాలో పురుడు పోసుకుని 50ఏళ్ళు అయిన సందర్భంగా రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో అక్టోబర్ 24న హైదారాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ ఠాగూర్ ఆడిటోరియంలో భారీ ఎత్తున బహిరంగ సభ ఉన్నందున విద్యార్థులు మేధావులు తరలిరావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వినయ్ కార్తీక్ కిరణ్ మధు ప్రసన్న రాకేష్ పల్లవి నందిని వర్షిత శరత్ చంద్ర బి.సురేష్ తదితరులు పాల్గొన్నారు.




# బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అబ్దుల్ కలాం జయంతి

### అబ్దుల్ కలాం ఆశయాలను సాధించాలి

కోదాడ టౌన్ అక్టోబర్ 15( ప్రజాజ్యోతి)
భారతరత్న, మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని బిఆర్ఎస్ పార్టీ కోదాడ పట్టణ



అధ్యక్షులు షేక్ నయీమ్ సీనియర్ నాయకులు పైడిమర్రి సత్తిబాబు లు అన్నారు. మంగళవారం కలాం జయంతి సందర్భంగా పట్టణంలోని గాంధీ పార్క్ లో ఉన్న ఆయన విగ్రహానికి పార్టీ శ్రేణులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశం గర్వించదగిన మహోన్నతమైన వ్యక్తి కలాం అనిహోనేటి యువత వారు చూపిన బాటలో నడుస్తూ వారి ఆశయాల సాధన కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు షేక్ నయీమ్ సీనియర్ నాయకులు పైడిమర్రి సత్తిబాబు, ఇమ్రాన్ ఖాన్, సుందర్ బాబు, అబ్బు బకర్, నాగరాజు, చిమ శ్రీను, సిద్ధల రాంబాబు, సంపత్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు ఉద్యోగస్తుల పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

### – ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కి వినతి పత్రం అందించిన బీసీ నేత లింగంగౌడ్

మిర్యాలగూడ, అక్టోబర్ 15,( ప్రజాజ్యోతి ):
శాంతిభద్రతలు కాపాడడం కోసం రేయింబవళ్ళు తమ కుటుంబాలను వదిలి పండుగ సెలవు దినం అనేవి లేకుండా విధులు నిర్వహిస్తున్న పోలీసు ఉద్యోగస్తుల పెండింగ్ లో ఉన్నటువంటి బిల్లులన్నీ వెంటనే విడుదల చేయాలని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ మంగళవారం సచివాలయం లో ఆర్థిక శాఖ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి



కె. కృష్ణా రావు ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాదాపు రెండు సంవత్సరాలుగా (15 టిఏలు,5 డిఏలు పిఆర్సి, ఏరియర్స్,వైద్య బిల్లులు మొదలగు) పెండింగ్లో ఉన్నాయి అని ఒక్కో పోలీస్ కు రెండు లక్షల నుంచి మూడు లక్షల వరకు బకాయిలు పెండింగ్లో ఉన్నందున ఆ యొక్క బిల్లులన్ని విడుదల చేయాలని కోరారు.ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు ఆరోగ్య భద్రత కార్డు ఉందని ప్రైవేట్ ఆసుపత్రులకు వెళితే ప్రైవేట్ ఆస్పత్రి యాజమాన్యాలు నిరాకరిస్తున్నాయని అన్నారు. పెండింగ్ బిల్లుల బకాయిలు విడుదల చేయకపోవడం వల్లనే ఆయా హాస్పటల్ లు నిరాకరిస్తున్నాయని అన్నారు . వేంటనే అన్ని రకాల బిల్లులు విడుదల చేయాలని లింగంగౌడ్ కోరారు.శాంతిభద్రతల పరిరక్షణ కోసం పనిచేస్తున్న పోలీసుల ఇబ్బంది గమనించి ప్రభుత్వం స్పందించాలని కోరారు.

## సిల్వర్ జూబ్లీ లో కలిసిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

గరిడేపల్లి అక్టోబర్ 15(ప్రజా జ్యోతి): సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం కల్మల్ చెరువు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1996-2000 బ్యాచ్ విద్యార్థులు 24 ఏళ్లు పూర్తి చేసుకొని,సిల్వర్ జూబ్లీ లో కలిసి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. ముందుగా జాతీయగీతంతో ప్రారంభించి,సరస్వతి మాతకి పూజ



చేసి ఒకరినొకరు సుపరిచితం చేసుకున్నారు. అందరూ కలిసిమెలిసి సంతోషంగా తమకు చదువు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించి,ఆశీర్వాదం తీసుకున్నారు.తమతో పాటు చదువుకొని భౌతికంగా దూరం అయిన వ్యక్తులను స్మరించుకొని నివాళులర్పించారు.అనంతరం పూర్వ ఉపాధ్యాయుల, విద్యార్థులు తమ పాఠశాలతో తమకున్న అనుబంధాలను గుర్తు చేసుకున్నారు.మధుర స్మృతులను జ్ఞాపకం చేసుకున్న నాటి విద్యార్థులు నేటి పౌరులన్నారు.సృష్టిలో అన్నింటిని అందరిని అలరించే బంధం స్నేహబంధమని, జీవితంలో పూర్వ విద్యార్థుల అ'పూర్వ'కలయిక మరుపురానీ,అమూల్యమైన ఘట్టమన్నారుఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు తెలుగు మాష్టారు డా"రావిరాల అంజయ్య,గణితం రంగారెడ్డి, పూర్వ వాచ్ మేన్ నర్సోజి, పూర్వ విద్యార్థులు దుర్గ, కల్పన,రాంబాబు,చంద్రయ్య, సంజీవ్,నాగశేఖర్,రవి, రాముడు,సైదులు,ఆర్.శ్రీను, నరేష్, శ్యాంసుందర్, నాగాచారి,సిహెచ్.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కారు ఢీకొని బాలుడు మృతి

గరిడేపల్లి అక్టోబర్ 15(ప్రజా జ్యోతి):



సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం రాయినిగూడెం గ్రామంలో కారు ఢీకొని బాలుడు మృతి చెందిన విషాద ఘటన మంగళవారం చోటుచేసుకుంది. ఎస్ఐ సి హెచ్ నరేష్ తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన బెక్కం అశోక్ కుమారుడు బెక్కం శ్రీరామ్(11) తన అమ్మమ్మ వెంకటలక్ష్మి తో కలిసి అతని తమ్ముడు సాయిరాం ని స్కూల్ బస్ ఎక్కించి ఇద్దరు తిరిగి రోడ్డు దాటుతున్న సమయంలో అతివేగంతో గరిడేపల్లి నుండి హుజూర్ నగర్ వైపు వస్తున్న కారు శ్రీరామ్ ని ఢీ కొట్టింది.దీంతో శ్రీరామ్ తలకు,రెండు మోకాళ్ళకు రక్తపు గాయాలయ్యాయి.చికిత్స నిమిత్తం హుజూర్ నగర్,కోదాడ హాస్పిటల్స్ కు తీసుకు వెళ్ళగా తమ వల్ల కాదని చెప్పగా ఖమ్మం ఆరోగ్య హాస్పిటల్ కు తీసుకెళ్లగా అప్పటికే బాలుడు మరణించినట్లు తెలిపారు.మృతుడి తండ్రి బెక్కం అశోక్ కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సిహెచ్ నరేష్ తెలిపారు.

### మంచిమాట

ప్రశాంతంగా జీవించాలనుకుంటే...
ఎదుటివారు మారాలని ఆశించకండి,
మార్చాలని ప్రయత్నించకండి-
మీరే మారండి. కాళ్ళకి ఏమీ
గుచ్చుకోకుండా ఉండాలంటే...
మనం చెప్పులు వేసుకుంటాంగానీ
వీధంతా తివాచీ పరచం కదా.

## అక్రమ అరెస్ట్ లను ఖండించిన ప్రజా సంఘాల నాయకులు

ఆలేరు అక్టోబర్15 (ప్రజాజ్యోతి): పర్యావరణానికి ముప్పు తెచ్చే విధంగా దామగుండం రాడార్ స్టేషన్ ను ప్రారంభించడాన్ని వ్యతిరేకించిన ప్రజా సంఘాల నాయకులు ఐఎఫ్టియు, పీఓడబ్ల్యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి గీత, ఏఐకెఎంఎస్ వికారాబాద్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మల్లేష్, మహేందర్, సీపీఎం జిల్లా కార్యదర్శి మహిపాల్ లను అక్రమంగా అరెస్టు చేయడాన్ని భారత కార్మిక సంఘాల సమాఖ్య తెలంగాణ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనార్దన్ అన్నారు. అక్రమ అరెస్టులను ప్రజలు, ప్రజాస్వామిక వాదులు మేధావులు, విద్యార్థి, యువజన, మహిళా సంఘాలు ఖండించాలని వికారాబాద్ జిల్లా దామగుండం ప్రాంతంలో విస్తారంగా ఉన్న అడవులలో రాష్ట్ర ప్రభుత్వం రాడార్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడాన్ని వ్యతిరేకిస్తూ గత నెల రోజులుగా ప్రజలు,ప్రజా సంఘాలు,మహిళా, విద్యార్దులు,యువకులు మేదావులు, ప్రజాస్వామిక వాదులు ఆందోళనలు చేస్తున్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదని అలాంటి పాలన ప్రజా పాలన ఎలా అవుతుందని జనార్ధన్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. నావీ రాడార్ స్టేషన్ ఏర్పాటు



కోసం పచ్చని అడవిలోని లక్షలాది మహా మహా వృక్షాలను నిర్దాక్షిణ్యంగా నరికి వేయడం, ప్రకృతిని ఆస్వాదించకుండా, ప్రకృతిని ధ్వంసం చేయడం, మూసీ నది ఉనికి కోల్పోయే విధంగా ప్రవర్తించడం అభివృద్ధి ఎలా అవుతుందో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ అడవులలోవైద్యానికి సంబంధించిన విలువైన ఆయుర్వేద మొక్కలను నామరూపాలు లేకుండా చేయడం ప్రజల ఆరోగ్యాలను దెబ్బతీయడమేనని, హైదరాబాదుకు ఊపిరితిత్తులాంటి దామగుండం ప్రాంతంలో రాడార్ నావీ స్టేషన్ ను ఏర్పాటు చేస్తే పచ్చని అడవి, అడవిని నమ్ముకొని బ్రతుకుతున్న అనేక జంతు జీవరాశులు కనుమరుగయ్యే పరిస్థితులు వస్తాయని,దామగుండం అడవిని ఆనుకొని ఉన్న పల్లెలు కలుషితమయ్యే ప్రమాదం కూడా పొంచి ఉన్నదని అన్నారు. ఆరోగ్యాన్ని దెబ్బతీసే అనేక మార్పులు సంభవించే పరిణామాలు చోటు చేసుకునే ప్రజా వ్యతిరేక మైన, ప్రమాదకరమైన రాడార్ నావీ స్టేషన్ ఏర్పాటును తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని జనార్ధన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

## మండల పరిషత్ కార్యాలయంలో సమీక్ష సమావేశం.

### ముఖ్య అతిథిగా పాల్గొన్న డిప్యూటీ సీఈవో శిరీష.

మునగాల అక్టోబర్ 15 (ప్రజాజ్యోతి): మునగాల మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో డిప్యూటీ సీఈవో, మునగాల మండల ప్రత్యేక అధికారి శిరీష అన్ని గ్రామాల స్పెషల్ ఆఫీసర్లకు, పంచాయతీ కార్యదర్శులతో మండలంలోని గ్రామాల అభివృద్ధి పై సమీక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆకు పాముల గ్రామం నందు గాలికుంటు వ్యాధుల వ్యాక్సినేషన్ను సందర్శించి, ఎల్ఆర్ఎస్ ప్లాట్ల పరిశీలన చేశారు. అదేవిధంగా ఐకెపి వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని, ఈజీఎస్ విభాగం నందు వచ్చే ఆర్థిక సంవత్సరానికి లేబర్ బడ్జెట్కు అనుకూలంగా ప్రతి గ్రామంలో 300 శాతం పనులు గుర్తింపు కార్యక్రమం పూర్తి చేయాలని అగ్రికల్చర్, హార్టికల్చర్, ఇరిగేషన్ అన్ని డిపార్ట్మెంట్లు అనుసంధానం చేసుకొని పనుల గుర్తింపు కార్యక్రమాన్ని నవంబర్ 20వ తేదీ లోపు పూర్తి చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. అదేవిధంగా గ్రామపంచాయతీ రికార్డుల నిర్వహణ గురించి వచ్చే సంవత్సరానికి నర్సరీ నిర్వహణ పై డిప్యూటీ సీఈవో సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మునగాల మండల తాసిల్దార్ వలిగొండ ఆంజనేయులు, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, ఏపీవో




శైలజ, ఈసీ కళ్యాణ్, అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, టిఏలు, ఐకెపి సీసీ సత్యం ,ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొనడం జరిగింది.

## పిడిఎస్ యూ 50 ఏళ్ల ఉత్సవాలను జయప్రదం చేయండి

ఆలేరు, అక్టోబర్15(ప్రజాజ్యోతి):




అక్టోబర్ 18న ఆలేరు పట్టణంలోని దినేష్ గార్డెన్స్ లో జరిగే పిడిఎస్ యూ అర్ధ శతాబ్ది ఉత్సవ సభను జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం ఆలేరు పట్టణంలో పలు ప్రాంతాలలో కరపత్రాలు అందిస్తూ ప్రచారం నిర్వహించారు. పిడిఎస్ యు పూర్వ జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు నాగరాజు, కుమార్ ఈ కార్యక్రమంలో పాల్గోని మాట్లాడుతూ ఉస్మానియాలో 1972లో జార్జిరెడ్డి స్థాపించిన పిడిఎస్ యూ గత 50ఏళ్లుగా అలుపెరుగని పోరాటాలు చేస్తూ, విద్యార్థులకు అన్ని రకాలుగా అండగా నిలుస్తుందని, హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీల పెంపుకోసం, స్కాలర్ షిప్పుల విడుదల కోసం, ఆలేరులో ఐటిఐ కాలేజీ, ప్రభుత్వ డిగ్రీ కాలేజీల సాధన కోసం పెద్ద ఎత్తున పోరాటాలు చేసిందని, తెలంగాణ ఉద్యమంలో పిడిఎస్ యూ ముఖ్య పాత్ర పోషించిందనీ, ఆ పోరాటాల్లో ఎన్నో అక్రమ కేసులను, నిర్బంధాలను అనుభవించిందని, కోలా శంకర్ లాంటి నాయకులు తన విలువైన ప్రాణాలు సైతం అర్పించారనీ, తన 50ఏళ్ల చరిత్రను గుర్తు చేసుకుంటూ ఈ నెల 18న ఆలేరులో జిల్లా సభ, 24న ఓయూలో రాష్ట్ర స్థాయి సభ నిర్వహిస్తున్నామనీ, ఈ సభకు ప్రస్తుత పూర్వ విద్యార్థులు, మేధావులు హాజరై ఈ సభలను విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో పిడిఎస్ యూ నాయకులు ఆర్ ఉదయ్, ప్రవీణ్, శ్రీనివాస్, కుమార్, బాలకృష్ణ, ఆకుల కృష్ణ, మహేష్, కుమారస్వామి, మురళి, మధు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మానాన్న అనాథాశ్రమంలో అన్నదానం

సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్ 15, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన ఆమరుడు బద్దుల అరవింద్ పుట్టినరోజును పురస్కరించుకొని ఆయన జ్ఞాపకార్థం చౌటుప్పల్ లోని అమ్మానాన్న అనాథాశ్రమంలో అన్నదానం చేశారు. ఆయన స్నేహితులు మంగళవారం అమ్మానాన్న అనాథ ఆశ్రమంలో అరవింద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఉప్పల నాగరాజు, కొండ శ్రీకాంత్, శివ ప్రసాద్, అంది నరేష్ తదితరులు పాల్గొన్నారు.

